REGD. NO. HNL 18 ESTD 1930 5-4-1991 శుక్రవారం రు. 1.50 లు

# జమీన్‌రైతు

సంపుటి: 63 సంచిక 14 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

ఫిన్లాండులో జరుగబోవు వెటరన్ అథ్లెటిక్స్‌లో పాల్గొనడానికి వెళ్తున్న మా మిత్రుడు

డాక్టర్ యం. శ్రీధర్‌రావుగార్కి

హృదయపూర్వక శుభాకాంక్షలు

రొటేరియన్ డి. సి. హరిబాబు
నెల్లూరు. ఫోన్ 23649.

ముఖ్యమంత్రి జనార్ధనరెడ్డిపై కక్ష తీర్చుకొనుటకు

# లోక్‌సభ ఎన్నికల్లో వెన్నుపోట్లు?

లోక్‌సభ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల ఓటమిద్వారా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిని రాజకీయంగా దెబ్బతీయాలని కాంగ్రెస్ నాయకులు కొందరు పెద్ద పథకం రచించినట్లు తెలుస్తున్నది. చెన్నారెడ్డి ఏలుబడి హయాంలో భ్రష్టుపట్టి ప్రజాభిమానం కోల్పోయిన కాంగ్రెస్ ప్రభుత్వానికి నాలుగంటే నాలుగునెలల వ్యవధిలో జీవంపోసి, అన్నివర్గాలచేత శెభాష్ అని పించుకొన్న జనార్ధనరెడ్డి పట్ల, ఇటు కాంగ్రెస్‌లోను అటు ప్రతిపక్షాలలోను ఈర్ష్యాద్వేషాలు భగ్గుమంటున్నాయి. జనార్ధనరెడ్డి పెరుగుదలకు ఏదో ఒక బ్రేక్ వేయకుంటే వ్యక్తిగతంగా తమకు ప్రమాదమన్న భయం కాంగ్రెస్ నాయకులలో ఏర్పడిపోయింది. ఈతరుణంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రంలోగనుక అధికశాతం సీట్లను కైవశం చేసుకుంటే, ఆ తర్వాత ముఖ్యమంత్రికి పట్టపగ్గాలుండవని వీరు కలవరపోతున్నారు; పార్టీ అభ్యర్థుల ఓటమిద్వారానే తమ అస్తిత్వాలు నిలబడతాయనేది వీరి అభిప్రాయం.

ఈ కూటమికి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నరసింహారెడ్డి, కె. రోశయ్య త్రయం నాయకత్వం వహిస్తున్నది. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని రెచ్చగొట్టడంద్వారా ముఖ్యమంత్రిని ఇరకాటంలో పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. పదవులురాని ఎమ్మెల్యేలు పలువురు వీరందరితో నిత్యం రహస్యమంతనాలాడుతున్నారు.

హఠాత్తుగా తలెత్తిన ఎన్జీఓల సమ్మె బెదిరింపుకూడా ఈకూటమి కుట్రఫలితమేనని గూఢచారి వర్గాల కథనం. సమ్మె తలపెట్టవలసినంత తీవ్ర సమస్యలేవీ ఇప్పుడు ప్రభుత్వోద్యోగులకు లేవు. జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రికాగానే, ఎన్టీఆర్ హయాంలోని సమ్మె కాలపు జీతపు సమస్య పరిష్కరించారు. రాజకీయవాదుల కంటే ఆయన అధికారులకు, ఉద్యోగులకే అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. అయినా వారు సమ్మెకు దిగుతున్నారంటే, దీనివెనుక రాజకీయ కారణాలు లేవని ఎవరూ విశ్వసించడం లేదు.

ఇవన్నీ ఇలావుంటే పిసిసి అధ్యక్షుడు శ్రీ హనుమంతరావు తనతోవ తనదన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎక్కడ సందు దొరికితే అక్కడ ముఖ్యమంత్రి కాళ్ళుపట్టి క్రిందకు లాగాలన్న ఆతృత ప్రదర్శిస్తున్నారు. అయితే ఈయనకు మాత్రం ఎన్నికల్లో పార్టీ దెబ్బతింటే, తన కాళ్ళ క్రిందకూ నీళ్ళువస్తాయన్న భయంవుంది. ఆ భయంతోనే శ్రీనివాసులురెడ్డి కూటమితో పరోక్షసంబంధాలు పెట్టుకోవడానికి కూడా సాహసించడంలేదు. హనుమంతరావు దృష్టి ఢిల్లీలో జనార్ధనరెడ్డి పరపతి తగ్గించే సంఘటనలపైనే కేంద్రీకృతమౌతున్నది.

## ప్రతిపక్ష నాయకులతో కలసి కుట్రపన్నుతున్నారా?

తెలుగుదేశం నాయకుడు శ్రీ వెంకటేశ్వరరావు వీరితో లోపాయికారిగా చేయికలిపినట్లున్నారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ మర్రిచెన్నారెడ్డి ఆశీస్సులు వీరికి పరోక్షంగా లభ్యమౌతున్నాయి. మరొక మాజీ మంత్రి శ్రీ జి. వి. సుధాకరరావు నేరుగా వీరితో చేతులు కలుపకపోయినప్పటికీ,

ఎవరేదృష్టితో పనిచేస్తే ఏమిగాక. జనార్ధనరెడ్డిని పార్టీలో ఒంటరివాడిని చేయాలన్నదే అందరి ఆశయం. అయితే రాజశేఖరరెడ్డి వంటి నికార్సయిన నాయకులు విశ్వాసం నిలుపుకోగలిగినన్నాళ్ళు జనార్ధనరెడ్డి ఒంటరికావడం జరగదు.

### అగ్రనాయకుల అలక

రాష్ట్రంలోని అగ్రనాయకులు ఒక్కొక్కరు ఒక్కొక్క అలకతో ఎన్నికల రణరంగానికి దూరంగా పారిపోతున్నారు. కురుక్షేత్రంలో భీష్మాచార్యుల వలె నిలబడి కాంగ్రెస్ సేనావాహినిని నడి

—తరువాయి 7 వ పేజీలో

NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS NCS

Ested 1983 PHONE : 26648

# Nellore Central School

NELLORE CENTRAL SCHOOL NCS DISCIPLINE DUTY DEVOTION NELLORE

**Rohini Nagar, Muthukur Road, Nellore-3**
( Affiliated to Central Board of Sec Education New Delhi )

**Admissions Start from 14-4-1991**

**for JKG, SKG & 1 to IV Classes**

**HOSTEL FACILITY AVAILABLE**

**Bus and Van Service available for Students residing in Nellore Town**

NOTE : 1) **JKG and SKG** Classes will function as usual in our **School at Gandhi Nagar** Behind Co-op. Central Bank Nellore-524 001

2) For full particulars, please contact our School Office at **Gandhi Nagar Nellore.**

**K. S. RAO**
CORRESPONDENT

# పినాకిని తీరం

## మనకూ దేవీలాల్లున్నారు!

[illegible]

## 'నరసింహావతారం'!

[illegible]

## సార్థకనాముడు!

[illegible]




# పుణ్యసంస్మరణ

మాన్యుడు, మరపురాని మా నేత

## సోమిరెడ్డి రాజగోపాలరెడ్డిగారు

(శ్రీనివాసమహల్ రాజయ్య)

కీర్తిశేషులై ఏప్రెల్ 6 తేదికి

ఎనిమిది సంవత్సరాలు నిండుతాయి

ఈ సంతాపదినం సందర్భంలో ఆ పుణ్యమూర్తిని

సంస్మరిస్తూ వారి పవిత్రాత్మకు

భక్త్యంజలి ఘటిస్తున్నాము

-కుటుంబ సభ్యులు

# అది అల్లూరు రోడ్డు కాదు- నేరుగా నరకానికి రహదారి!

నెల్లూరునుంచి అల్లూరుకు బయలుదేరితే పీడ వదలేదాక అల్లాడుతూనే, చూడ లేనిది చూస్తున్నారు; నేరుగా నరకానికి పోతాం, యమధర్మరాజును దర్శనంచేసు కుంటాం!

ఇది అతిశయోక్తి కాదు, పచ్చినిజం! జిల్లాలో ప్రధానమైనరోడ్లు ఇంత దౌర్భాగ్య స్థితిలో వున్నాయని, దరిద్రం కొట్టుకుంటు న్నాయని, దివాలా తీసివున్నాయని మేమే కాదు మీరుకూడా ఊహించలేరు. అడుగడుగునా గుంటలు, గతుకులే; ఒక్క అడుగైనా చదరంగా, సున్నంగా లేదు. కొన్ని చోట్ల తారురోడ్డు ఇరువైపుల కోసుకుపోయి మధ్యలో కొద్దిగా మిగిలివుంది; మరికొన్ని చోట్ల అయితే రోడ్డుమూర్తిగా లేదు. రోడ్డు మధ్యలో పోవడం బ్రహ్మతరంకూడా కానంత దుస్థితిలోవుంది తెలుగుదేశం అధి కారానికి రాకముందు ఒకసారి అల్లూరు రోడ్డును అద్దంలా తీర్చిదిద్దింది అప్పటి ప్రభుత్వం; నెల్లూరునుండి అల్లూరుకు పోవడానికి గంటకూడా పట్టేది కాదు; ప్రయాణ బడలిక వుండేదే కాదు ఇప్పుడు చూస్తే ఆరోడ్డేనా ఈరోడ్డు అనిపిస్తుంది; అప్పుడుచూసినవారు నమ్మనేలేరు!

ఎందుకిట్లా తయారైంది? తెలుగుదేశం ప్రభుత్వపు ఏడేళ్ళకాలంలో ఆరోడ్డుమీద దుమ్ముకూడా ఊడ్చలేదన్నమాట! ఓట్లు వచ్చేవరకు ఆగలేదు, మాటల మాయాజా లంతో మభ్యపెట్టడంతప్ప, బహుజనోప యుక్తమైన రోడ్లు నిర్వహణపట్ల శ్రద్ధచూపి వుండాల్సింది. ప్రధానమైన రోడ్లు యివి కొంతవరకు ప్రయాణయోగ్యంగా వుండేవి.

ఆశ్చర్యం ఏమిటంటే ఆ నియోజక వర్గానికి బరేళ్ళపాటు ప్రాతినిధ్యం వహిం చిన సి పి ఎం ప్రజానాయకుడు శ్రీ జక్కా వెంకయ్య ఏమిచేసినట్లు?

ప్రస్తావన వచ్చిందికాబట్టి మరొక సంగతి. ఇందుకూరుపేటగా పోయే పూడిరోడ్డువుంది. అది రోడ్డా? దొంకైనా అంత హీనంగా వుంటుందా? ఈ రోడ్డులో ఒకసారి పోయివస్తే కాస్సేపు డాక్టర్ల సహాయం అవసరంలేదు; బాగున్న ఎము కలు విరగడానికి, విరిగిన ఎముకలు పాటునపడడానికి పుత్తూరుకు పోనక్కర్లేదు.

మురరామ - అల్లూరురోడ్డుకో అక్క డక్కడ కంకరపోసి తారులో కలిపి వదు లుతున్నారు దెబ్బతినాలంటూ. అసలు ప్రభుత్వం ఇవ్వవలసిన అంతేనా? లేక కాంట్రాక్టర్లు చేసున్నపనా ఇది? కాస్త చూడండి! సుబ్బరామిరెడ్డిగారూ! ఈ రోడ్డున మీరు ప్రయాణం చేయడంలేదా? మీ వాళ్ళు వాహనంకాలేదా? మీకాడు నూరు వరలేదా? పంటలల్లూరుగా ప్రఖ్యాతి గాంచిన ఈరోడ్డు ఇంత హేయంగా వుండడం పరువుతక్కువండి!

## జిల్లావార్తలు

### కావలిలో తిక్కవరపు రామిరెడ్డి శతజయంతి

కావలి విశ్వోదయ విద్యాసంస్థల యాజ మాన్యం, జవహర్ భారతి కాలేజి ఆవర ణంలో 29 తేదీ స్వర్గీయ తిక్కవరపు

—కొరవ 8 పేజీలో

# దామా నెల్లూరు సొసైటీలో 35 లక్షలు గుటకాయస్వాహా!

సూళ్ళూరుపేట తాలూకా దామా నెల్లూరు సొసైటీలో దాదాపు 35 లక్షల రూపాయల గుటకాయస్వాహా జరిగినట్లు అధికార్లు తేల్చారు 1979 నుంచి 1987 మధ్యకాలంలో ఈగోల్మాల్ జరిగింది. ఈ ఎనిమిదేళ్ళలో ఇద్దరు అధ్యక్షులు మారారు అధికార్ల అందనా ప్రకారం పీఠంలో మొదటి అధ్యక్షుడు శ్రీ శంక రయ్యది చాలా చిన్న మొత్తం. ఆయన నూరేళ్ళ హయాంలో కేవలం 17 వేలా 460 రూపాయలు లెక్క తేలకుండా పోయింది. ఇందులో గోల్మాల్ కంటే, లెక్కలు సక్రమంగా చెప్పలేకపోవడమూ

—కొరవ 10 వ పేజీలో

# సహకార ఎన్నికలు జరిగితే గ్రామాలు అశాంతిమయమౌతాయి!

జిల్లాలో సహకార ఎన్నికల జ్వరం క్రమేపీ పెరుగుతుంది. వాయిదా పడతా యన్న వార్తలు బస్‌తో కలిసిన ఒడుదు డుకులాగా పనిచేసి వేడిని తగ్గిస్తున్నప్ప టికీ, ఒకవేళ జరిగిపోతే మనం ఏమౌతుంది వీలామేమోననే ఆతృత ఆశావహుల ఆగ్రహాగ్రతను నూటఒకడిగ్రీలకు పెంచు తున్నది.

నిజానికి జిల్లాలో ఏ రాజకీయపార్టీ లేదా నాయకుడు సహకార ఎన్నికలకు సిద్ధంగా లేరు. నామినేషన్ల తతంగం ప్రారంభమైపోయినతర్వాత కూడా ఎవరూ కనీసపాటి ఆసక్తి ప్రదర్శించడంలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలంగా వారిస్థితి ఇదే! సహ కార ఎన్నికలంటే తేనెతుట్టెను కదిపినట్లవు తుంది. గ్రామాలలో వర్గాలేర్పడతాయి పంతాలు, పట్టుదలలు పెరుగుతాయి. ఒక సారి ఆరొట్లో దిగడం తెలిస్తే, ఈ రోజుల దెబ్బలు తప్పించుకోవడం సాధ్యంకాదు. ఎన్నికలు జరుగుతాయనే గ్యారంటీవుంటే, 'సహకారం'లోని 'మాధుర్యం' తెలిసిన రాజకీయవాది ఎవరూ దానిని వదులుకో లేదు. అయితే సుప్రీంకోర్టు ఆదేశాన్ని అమలుపర్చాలనే నిర్బంధంతో, ముక్కు బడిగా ప్రభుత్వం ఎన్నికల ప్రకటన చేసి ఉండవచ్చు. దానిని నిర్వహించే చిత్త శుద్ధి లేకపోవడంతో, రాజకీయ వాదులూ తప్పుబడిపోయారు.

సొసైటీల దురిమంగిన గ్రామస్థాయి సహకార స్వాములుమాత్రం నాయకుల వలె నిర్లిప్తంగా వుండలేకపోతున్నారు. వాయిదాకు కోర్టు సమ్మతించకపోతే, ఎన్ని కలు జరిగిపోతాయనే భయంతో, సొసై టీపై ఆసక్తివున్నవారంతా నామినేషన్లు మాత్రం పక్కాగా వేస్తున్నారు. కాని, ఎన్నికల ప్రకటన అనూహ్యంగా వెలు వడడంతో, ఓటర్లలిస్టుల మార్పులేర్పుల చాలామందికి అలివికాలేదు. గత సంవ త్సరంతో తిరిగిపోయిన అధ్యక్షుల పద వులు, రద్దు ఇవ్వటోయేముందుగానే తమకు ప్రతికూలురైనవారి పేర్లను జాబితానుంచి తొలగించి, తమవారిని దండిగా చేర్చు కున్నారు. సొసైటీలలో ఇది మామూలు తతంగమే. ఎదుటివాడికి అవకాశం,తగిన సమయం రెండూ లభించనందువల్ల ఎన్ని కలు అధికారం ఏకపక్షంగా వుండబో తాయి. ఈ పరిస్థితి గ్రామాలలో చిచ్చు రేపుతుంది. పాతఅప్పులు రద్దయి, కొత్త అప్పులకు సస్యం అవకాశం ఏర్పడిన పరిస్థితులలో అందరికీ సొసైటీలపై ఆశ పెరిగిపోయివుంది. సువర్ణ సహకారావకా శాన్ని వదులుకొనేందుకు ఎవరూ సిద్ధంగా లేరు.

> **నాయకులు నిర్లిప్తంగా వున్నా సొసైటీ అభ్యర్థులు ఆరాటపడుతున్నారు!**

—కొరవ 8 వ పేజీలో


## •• ఉత్తరక్రియలు



Dr. K. DILIP
Retired Dist. Medical & Health Offiter

మా తండ్రి

## డా. కొల్లి దిలీప్‌రెడ్డిగారు

31-3-91 తేది ఉ॥ 9-40 గం॥కు స్వర్గస్తులైనారు.

వారికి దైవసన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ,

శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి ఉత్తరక్రియలు

10-4-91 తేది బుధవారం పెద్దకర్మ

ఉదయం 10 గంటలకు నెల్లూరు ఫత్తేఖాన్‌పేట

లోని మా స్వగృహమున జరుగును,

బంధుమిత్రులు తెలియగోరుతాము.

కుమారులు-కోడలు : కె. గురవారెడ్డి-రేఖ
కె. సుబ్బారెడ్డి

కుమార్తెలు-అల్లుళ్ళు : డా. యం. జ్యోత్స్న USA-మధుసూదన్‌రెడ్డి USA
డా॥ కె. రాధారాణి-డా॥ బి.వి. రఘునాధరెడ్డి MDS

వంశధార-వర్షారెడ్డి (మైక్రోవ్యాలీ)

# కాంగ్రెస్ టికెట్లకు సినిమా ప్రముఖులు ఎగబడ్తున్నారు

తెలుగు సినిమా ప్రముఖులలో పలు వురికి పార్లమెంటు పార్లమెంట్‌పై మనసు మళ్ళుతున్నది. 1989 ఎన్నికల్లో కృష్ణ, జమునలు సునాయాసంగా లోక్‌సభ సభ్యులై పోవడంతో, రామోజుకు కాకూర దన్న ఆశ చాలామందిలో వెంపర్లాడు

దాసరి, కృష్ణంరాజు, ప్రభాకర రెడ్డి కొత్తగా సీట్లు కోరుతుంటే కృష్ణ స్థానచలనం కావాలంటున్నాడు

తున్నది. సినిమాలలో ఎంత పేరు ప్రఖ్యాతులు పొందినప్పటికీ, రాజకీయంగా వచ్చే గుర్తింపు ప్రత్యేకమైనదని గ్రహించడంతో వీరికి మనసు నిల్వడంలేదు. పార్లమెంట్ సభ్యులకు లభించే వసతులు, గౌరవాలు అన్నిన్నికావు. కోట్ల రూపాయలు ఆర్జించినప్పటికీ, ప్రజలలో ఎంత పేరు ప్రఖ్యాతులు సంపాదించినప్పటికీ, విమానం టికెట్ సంపాదించాలన్నా సాదా లోక్‌సభ సభ్యుడు పొందే ప్రాధాన్యం వీరికి రాదుకదా! ఢిల్లీలో, హైదరాబాద్‌లో ఏ ప్రభుత్వాధినేతను కలవాలన్నా పార్లమెంట్ సభ్యుడు నేరుగా దూసుకుపోగలడు తనువు పుంజేరవు ఎంత పెద్ద మెగాస్టార్ అయినా అంత తొరవగా లోపలకుపోలేడు.

ఈ తేడాలే సినిమా స్టార్లను రాజకీయం వైపుకు ఆకర్షిస్తున్నాయి.

దినపత్రిక నిర్వహణద్వారా ప్రభుత్వ వ్యవహారాలలో, రాజకీయాలలో కీలక పాత్ర వహించాలని కలలుకని విఫలమైన దాసరి నారాయణరావు ఈ వరుసలో ప్రథముడుగా నిలుస్తున్నాడు. దాసరికి మొదటినుంచీ ఆత్మవిశ్వాసం ఎక్కువ అందరికంటే తానధికుడనే భావముంటుంది తనకు టిక్కెట్ ఇవ్వడం కాంగ్రెస్ పార్టీ బాధ్యత అని భావిస్తున్నారాయన. తెలుగుదేశం హయాంలో ఎన్.టి.ఆర్.ను ఎదిరించి నిల్చిన కొద్దిమంది సినిమా ప్రముఖులలో తానొకడు కాబట్టి తనకు అవకాశం ఇవ్వడం న్యాయమని ఆయన భావన

తాపునాడు వ్యవహారంలోనూ దాసరికి ప్రమేయం వుంది. ఆయన కోరే నియోజకవర్గం నర్సాపూర్ అయితే ఇకే నియోజకవర్గంలో తనకు స్థానం కల్పించా

—కొరవ 11వ పేజీలో

# రాజేంద్రప్రసాద్‌కు ఎక్కడ లేని గిరాకి!

'విచిత్రమందారం' చిత్రంద్వారా ఉత్తమ నాయకుడుగా ఎంపికైన రాజేంద్రప్రసాదుకు తెలుగు చిత్రపరిశ్రమలో ఎక్కడ లేని గిరాకి ఏర్పడిపోయింది. మామూలు



ఆగ్రిమెంటులో నాగేంద్రబాబు, అనూష

గానే రాజేంద్రప్రసాద్ బిజీ నటుడు. చిన్న బడ్జెట్ నిర్మాతలకు తరుముతో కుండా దొరికే హీరో ఆయన, భారీ సెట్టింగులు, భారీ షెకింగులు, మెగాస్టార్ల ఖరమైన పాత్రలలో పసిగిపోయివున్న తెలుగు ప్రేక్షకులకు రాజేంద్రప్రసాద్ చిత్రాలు తలనొప్పిమాత్రలవంటివి. అయనను పెట్టి

'నిమాతీస్తే మినిమం గ్యారంటీ అన్న నమ్మకం నిర్మాతలకు పెరిగింది. ఆదుకో సగానికిపైగా బాక్సాఫీసుదగ్గర చానీ విజయాలుసాధిస్తున్నప్పటికీ, రాజేంద్రప్రసాద్ ఎప్పుడూ అగ్రశ్రేణి నటుడుగా పేరు తెచ్చుకోలేదు. నిర్మాతలు దర్శకులు కూడా అలా గుర్తించలేదు.

రాజేంద్రప్రసాద్ టాలెంటున్న

మద్రాసు సినిమావార్తలు

నటుడు. పైగా నటనలో శిక్షణ పొందినవాడు! అయితే హాస్యపాత్రలతో అటు సత్యనారాయణ, నిర్మాతలందరూ అతనికి అవేపాత్రలు ఇస్తూవచ్చారు. విచిత్రమందారం లో రోల్ అతని భిన్నమైనది. అందులో సీరియస్ నటనను, తన ప్రతిభను చూపించుకునే అవకాశం దక్కిందాయనకు. దానికి అవార్డు రావడంతో నిర్మాతలిప్పుడు రాజేంద్రప్రసాద్ వెంటపడుతున్నారు. అన్నిరకాల పాత్రలకు ఆయనకిప్పుడు ఆఫర్లు వస్తున్నాయి.

## హేమమాలిని చిత్రంలో చిరంజీవి హీరో

'ప్రతిబంధ్' వనవిజయం సాధించడంతో చిరంజీవికి బొంబాయిలో మంచి

—కొరవ 11 పేజీలో

# అసెంబ్లీచర్చే అసెంబ్లీరౌడీకి ఎక్కడ లేని ప్రచారం కల్పించింది!

ఈ చిత్రం పేరు చాలా సంచలనం రేకెత్తించింది. ప్రజల్లో గాదు ప్రజా నాయకుల్లో, రాజకీయరంగంలో, అసెంబ్లీ భవనంలో.

గుమ్మడికాయ దొంగలెవరయ్యా అనగానే భుజాలు తడుముకున్నట్లు "అసెంబ్లీ రౌడీ" అనగానే కొంతమంది లెజిస్లేటర్లు భుజాలు తడుముకున్నారు. అసెంబ్లీలో బజారు రౌడీలకన్నా హీనంగా ప్రవర్తించే యం. యల్. ఏ లు వున్నారనుకోండి. అసెంబ్లీలోనే కాదు నియోజకవర్గంలోనూ రక్తపాతం సృష్టించే ఎ. ఎల్. ఏ. లూ వున్నారు. అలా వున్నవారిని అసెంబ్లీ రౌడీగా ఒక సినిమా పేరున. వేలెత్తి చూపటం వారికిదాలా నామూషీగా తోచినట్టుంది. అందుకే ఇటీవల అసెంబ్లీలో ఈ చిత్రం

## చిత్ర సమీక్ష

గిద్దలూరు గోపాలరావు

పేరుపై దుమారం రేగింది. దీనివల్ల దూపం తెగకపోయినా, పరోక్షంగా ఇది చిత్ర నిర్మాతకు మంచిపబ్లిసిటీ ఇచ్చింది. ఇలాంటి చిత్రాల పేర్లమీద చిత్రాల్లోని సంఘటనలమీద విరుచుకపడేదానికి ముందు తాము ఆత్మపరిశీలన చేసుకోవడం మంచిదికాదా!

ఇంతకూ ఈ "అసెంబ్లీరౌడీ" చెప్పే సారాంశమేమిటయ్యా అంటే, నీతి, నిజాయితీ కలవారిని, నిస్వార్థపరులని, ప్రజాక్షేమాన్ని పరిరక్షించే పురుషోత్తములను పంపవలసిన అసెంబ్లీకి రౌడీలను ఎన్నికచేసి పంపుతున్నారు. వీరు పదవీబలంతో తమ పదవీకాలపరిమితిలో తమ లైపోవాలన్న ధ్యేయంతో రాజకీయాన్ని వ్యాపారంగా మారుస్తున్నారు ఇది జరగకూడదు. మనిషి, మనిషినిచంపే రాజకీయం చలామణి కాకూడదు ఈ నగ్న సత్యాన్ని ఈ చిత్రం బాహాటంగా చాటింది. ఇది రౌడీల్లా ప్రవర్తించే లెజిస్లేటర్లకు గొడ్డలి పెట్టులా తోచినట్టుంది.

ఈ చిత్రానికి సంబంధించిన కథ చాలా చిన్నది. శివాజీ (మోహన్‌బాబు) అనే యువకుడు నిరుద్యోగిగా వుంటాడు జనార్ధన్ (మోహన్‌రాజ్) రౌడీనాయకుడుగా వుంటాడు తనవాళ్ళనుహింసించినందుకు శివాజీ, జనార్ధన్‌ముఠాతో కలియబడి ఒకరిద్దరిని చంపుతాడు జైలుపాలవుతాడు. శివాజీని విడిపించే ప్రయత్నంగా అతని తండ్రి (జగ్గయ్య), తల్లి (అన్నపూర్ణ) అతనిచేత యం యల్ ఏ సీటుకు పోటీచేయిస్తారు జైల్లో వుండే శివాజీ గెలుస్తాడు. అది భరించలేని జనార్ధన్ శివాజీ తల్లిదండ్రులను హత్యచేస్తాడు. శివాజీ తన ఎం.ఎల్.ఏ పదవికి రాజీనామాచేసి మామూలువ్యక్తిగా, పగసాధింపుధర్మంగా, జనార్ధన్ను అంతమొందిస్తాడు. కథ సుఖాంతమౌతుంది.

ఈ చిత్రంలో జనార్ధన్ వంటి రౌడీలు తాము ధరించిన లుంగీలు పైకెత్తి కట్టి ఆ

—కొరవ 11వ పేజీలో












పుణ్యమూర్తి అయిన మా ప్రియతమ జనకుడు

## పురిణి వెంకటరమణయ్యగారు

29-3-91 తేది శుక్రవారం

స్వర్గస్థులైనారు

### వారి ఉత్తరక్రియలు

19-4-91 శుక్రవారం శిలాప్రతిష్ఠ-20-4-91 శిలోద్వాసన
పురిణిలో మా స్వగృహమున జరుగును,
బంధుమిత్రులు తెలియగోరుతాము.

పి. శ్రీనివాసులు ... డాక్టర్ పి. చంద్రశేఖరయ్య ... పి. కోదండరామయ్య


'మంజు' అనగానే నెల్లూరువారికి జ్ఞాపకమొచ్చేది మంజు చికెన్ బిరియాని, చికెన్ ఫ్రై!

ఎంతోకాలం తర్వాత మరలా సింహపురీయులకు చవులూరించే మాంసాహారాన్ని
"మంజు" వారి నేతృత్వంలో మీకందించేందుకు

## న్యూ మంజు హోటల్ ఏ.సి.

వెజిటేరియన్ & నాన్ వెజిటేరియన్

నెల్లూరు, జొన్నలగడ్డవారివీధి రాధా థియేటర్ ఎదురుగా 4-4-1991 తేది

మద్రాసు పల్లవ గ్రానైట్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్
శ్రీ కె. సుబ్బారెడ్డిగారి అమృత హస్తాలతో ప్రారంభించాము

మీ సంతృప్తే మా ఆకాంక్ష! మీ రాకే మా ఆనందం!

కె. శ్రీధర్‌రెడ్డి — ఎల్. రవీంద్రరెడ్డి

ఆదర వాంఛితులు

'మంజు' కృష్ణారెడ్డి – కె. బాలకృష్ణారెడ్డి


Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, - Nellore